


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

**గుంటూరు పల్నాడు**

బుధవారం 09 జులై 2025 - పేజీలు 8


- **అక్రమార్కుల జేబుల్లోకి ప్రజల కష్టార్జితం**
- **లైసెన్సులు లేకుండా చిట్టీల నిర్వహణ**
- **జోరుగా సాగుతున్న రోజు, 15 రోజులు, నెలవారి చిట్టీలు**
- **నమ్మకంతో చిట్టీలు వేస్తే జేబులకు చిల్లులు**




# కోట్లు కొట్టేస్తా..! ఐపీ పెట్టేస్తా..!

ప్రైవేట్ చిట్టీల పేరుతో లైసెన్సులు లేకున్నా తెలిసిన వారని నమ్మకంతో చిట్టీలు వేస్తే జేబులకు చిల్లులు పెడుతున్నారు. ప్రైవేటు చిట్టీ, వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారుల అమాయక ప్రజల కష్టార్జితమైన సొమ్ము జమ చేస్తున్నట్లు నటించి... తీరా సమయానికి దాచుకున్న డబ్బులు అడిగితే ఐపీ పెట్టి ఉడాయిస్తున్నారు. ఎంతో నమ్మకంగా డబ్బుకు భరోసాగా ఉంటారని భావిస్తే నమ్మినోళ్లే నమ్మకద్రోహం చేయడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. పల్నాడు, గుంటూరు జిల్లాల వ్యాప్తంగా అనుమతులు లేని ప్రైవేట్ చిట్టీలు నడపరాదని తెలిసినా కొంతమంది యథేచ్ఛగా రోజువారీ, వారం, 15 రోజులు, నెలవారి చిట్టీలను నడుపుతున్నారు. దాచుకున్న సొమ్మును తిరిగి ఇవ్వాలని అడితే చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని ఐపీ నోటీసులు ఇంటికి పంపిస్తున్నారు. ...

**గుంటూరు /పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
రోజువారీ కూలీలు, ప్రైవేటు ఉద్యోగులు, ఆటో ట్యాక్సీ డ్రైవర్లు, చిరు వ్యాపారులు, ఇతరత్రా ప్రజలు తమ రక్తాన్ని చెమటగా మార్చి డబ్బులు కూడ పెట్టుకుంటుంటారు. కూడబెట్టుకున్న డబ్బులు చిట్టీలు వేస్తూ, వడ్డీ వస్తుందని ఆశతో అప్పుగా ఇస్తూ కాలం వెళ్లదీస్తుంటారు. కూడబెట్టిన డబ్బులు ఆడపిల్లల పెళ్లిళ్లకు, పిల్లల చదువులకు ఉపయోగపడుతుందని భరోసాతో ఉంటారు. ఎంతో నమ్మకంగా డబ్బుకు భరోసాగా ఉంటారని నమ్మినోళ్లే నమ్మకద్రోహం చేస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా కష్టపడ్డ సొమ్ము దోచుకుంటూ అమాయకుల నడ్డి విరుస్తున్నారు. నమ్మి డబ్బులు దాచి పెట్టుకున్న వారు నమ్మకద్రోహం చేస్తూ రూ.కోట్లు కూడబెట్టుకున్న తర్వాత నమ్మకద్రోహం చేస్తూ నడ్డి విడుస్తున్నారు. ప్రైవేట్ చిట్టీల పేరుతో లైసెన్సులు లేకున్నా తెలిసిన వారని నమ్మకంతో చిట్టీలు వేస్తే జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఇక అధిక వడ్డీల ఆశలు చూపి రూ.లక్షలు కాజేస్తున్నారు. ప్రైవేటు చిట్టీ, వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారుల ఉచ్చులో పడి ఉమ్మడి

**మిగతా 3లో**

# గుంటూరు జిల్లాలో 12 పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు

**స్పందించిన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి: పెమ్మసాని ధన్యవాదాలు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గ్రామీణ పాలన బలోపేతం దిశగా ఏపీ ప్రభుత్వం మరో కీ లక అడుగు వేసింది. గుంటూరు జిల్లాలోని 14 పంచాయతీలకు నూతన భవనాలు కావాలని వచ్చిన వినతుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. 12 పంచాయతీలకు భవనాలు మంజూరు చేసింది. దీంతోరాష్ట్ర ప్రభుత్వానికి, పంచాయతీ రాజ్ శాఖకు కేంద్రమంత్రి పెమ్మసాని మంగళవారం ధన్యవాదాలు తెలిపారు. చేబ్రోలు, దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర, పొన్నూరు, మేడికొండూరు, పెదనందిపాడు, పెదకాకాని, ప్రత్తిపాడు 9 మండలాలలోని 14 గ్రామపం చాయతీలకు నూతన భవనాలు కావాలని కోరుతూ మార్చి 16వ తేదీన పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ డైరెక్టర్ వి.ఆర్ కృష్ణ తేజకు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కోరిన మీదట లేఖ రాశారు .కాగా రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలకు

**మిగతా 3లో**




# నేడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**తెనాలి,(కొల్లిపర), మేజర్ న్యూస్ :** లేబర్ కోట్స్ రద్దు ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా మంగళవారం మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్ఎన్ కే సుమతికి ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు నాయకులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గం బ్రిటిష్ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు పోరాడి సాధించుకున్న చట్టాల్లో కార్మికులకు ఉపయోగపడే అంశాలను తొలగించి లేబర్ కోర్స్ తీసుకురావటం దుర్మార్గం అన్నారు. దీనివలన కార్మిక వర్గం సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా పోతుందని ఆయన ఆవేదన చెందారు. ఒకే ఎన్నికలు ఒకే జీఎస్టీ ఆయన ఓదరగొడుతున్న మోడీ ప్రభుత్వం కార్మికులకు దేశమంతట ఒకే వేతనం ఎందుకు అమలు చేయదని ఆయన ప్రశ్నించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ధరలు పడిపోవడానికి కేంద్ర ప్రభుత్వం విధానాలే కారణమని ఆయన తెలిపారు. కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా బుధవారం జరుగుతున్న సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఎం జయప్రద మాట్లాడుతూ బుధవారం 9 గంటలకు ఆశా కార్యకర్తలు అందరూ కొల్లిపర అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని అక్కడ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అరుణ, శివలీల తదితరులు పాల్గొన్నారు.

# పిన్నెల్లిలో "సుపరిపాలనలో తొలి అడుగు"



**మాచవరం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామం నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రమాదవశాస్తూ కాలు విరిగి ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్న ఇస్రం ప్రభుదాస్ కి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేస్తాను అని గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఇచ్చిన మాట ప్రకారం, మంగళ వారం యువనాయకులు, గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీనివాస్ రావు తనయుడు యరపతినేని నిఖిల్ చేతుల మీదగా రూ. 15000/- (పదిహేను వేల) రూపాయలు ఆర్థిక సాయం చెయ్యడం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న నల్లబోతుల నరసింహారావుకు 25000 (25వేల రూపాయలు), నల్లబోతుల పెద పుల్లయ్యకు 25000,( 25వేల రూపాయలు) గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట ప్రకారం తన తనయుడు నిఖిల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధికార ప్రతినిధి అశోక్, పిన్నెల్లి మాజీ సర్పంచ్ చింతపల్లి జానీ భాష,యరవేద రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ఉపాధి కల్పనకు మిషన్ ఫర్ ది యూత్ సేవలు ఆదర్శనీయం

▸ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు






**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** విద్యా ఉపాధి కల్పనకు మిషన్ ఫర్ ద యూత్ సేవలు ఎంతగానో కృషి చేయటం అభినందనీయ మని మాజీ మంత్రివర్యులు, వేమూరు శాసనసభ్యులు నక్కాఆనందబాబు పేర్కొన్నారు. స్థానికంగా జరిగిన మిషన్ ఫర్ ద యూత్ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో నక్కా ఆనంద్ బాబుతో పాటు మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్సీ డొక్కామాణిక్ వరప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇరువురి చేతులు మీదుగా లోగో ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మిషన్ ఫర్ ద యూత్ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ తరహా కార్యక్రమాలలో ఉద్యోగస్తులు అందరు కూడా భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. విశ్రాంత పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ బుస్సా రత్న ప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాలలో ఉన్న పేద యువతను ఉద్యోగ వ్యాపార రంగాలలో ప్రోత్సహించడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులందరూ భాగస్వాములు కావాలని రత్న ప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమా నికి హాజరైన గౌరవ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ రత్న ప్రసాద్ 1986 పి ఆర్ సి లో నష్టపోయిన అసిస్టెంట్ ఇంజనీర్లకు 60 కోట్ల రూపాయలు సాధించడంలో, ఇంజనీర్లపై న్యాయంగా మోపబడిన విజిలెన్స్ కేసులు ఎత్తివేయబడడానికి రత్న ప్రసాద్ కృషి ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు జి బ్రహ్మయ్య, కే శివకుమార్, జి అశోక్, జెడ్ రమేష్, కొరివి వినయ్ కుమార్, ఆలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి సంక్షేమంలో కూటమి తొలి అడుగు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామ ముస్లిమ్ ఏరియాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డెయిరీ చైర్మన్ శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మంగళవారం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామంలోని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను అందజేసి గ్రామంలో వారికున్న సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం -జనసేన - బిజెపి పార్టీల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఇన్ఫోసిస్ సహకారంతో కెఎల్‌యులో జనరేటివ్ ఎఐ, డీప్ లెర్నింగ్ పై అవగాహనాసదస్సు



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** నైపుణ్యాభివృద్ధి ఆవిష్కరణలలో భారతదేశంలోని ప్రముఖ సంస్థలలో ఒకటైన కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో జనరేటివ్ ఎఐ, డీప్ లెర్నింగ్ అనే అంశం పై నాలుగు రోజుల అవగాహనాసదస్సును మంగళవారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం భారతదేశంలోని ప్రముఖ సాంకేతిక సంస్థలలో ఒకటైన ఇన్ఫోసిస్ సహకారంతో నిర్వహించబడుతోందని కెల్ యు స్కిల్ డెవలెప్ మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక అవగాహనా సదస్సు ఈ నెల 8 నుండి 11 వరకు జరుగుతుందన్నారు. వివిధ విభాగాల నుండి పలువురు ఆచార్యులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ లెర్నింగ్ యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలపై అత్యాధునిక పరిజ్ఞానం, ఆచరణాత్మక అంతర్దృష్టులను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇన్ఫోసిస్ నుండి నిపుణులైన సాంకేతిక నిపుణులు అమల్ సలీలన్, ఎం.కె. అబిద్ శిక్షణా తరగతులకు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. ఈ వర్క్ షాప్ రెండు అధిక-ప్రభావ ప్రాంతాలను కవర్ చేస్తుందన్నారు. 1. జనరేటివ్ ఎఐ విద్యారంగం, పరిశ్రమలో ప్రాథమిక అంశాలు, సాధనాలు, నైతిక చిక్కులు, అనువర్తనాలను కవర్ చేస్తుందన్నారు. 2. డీప్ లెర్నింగ్ - న్యూరల్ నెట్‌వర్క్‌లు, ఆర్కిటెక్చర్‌లు, రియల్-టైమ్ డిప్లాయ్‌మెంట్ యూజ్ కేసులపై దృష్టి సారించడమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని డీన్ స్కిల్ డెవలప్‌మెంట్ డాక్టర్ ఎ శ్రీనాథ్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ జిపిఎస్ వర్మ, ఇతర అధికారులు, పరిశ్రమ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ అధికారులు ప్రపంచ సాంకేతిక ధోరణులతో సమకాలీకరించడానికి నిరంతర అధ్యాపక నైపుణ్యాలను పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్క చెప్పారు. ఉన్నత విద్య, పరిశోధనలలో ఎఐ యొక్క పెరుగుతున్న ఔచిత్యాన్ని వివరించారు. ఈ చొరవ పరిశ్రమ-విద్యారంగం సహకారాన్ని పెంపొందించడానికి, పరిశ్రమ 5.0 డిమాండ్లకు అనుగుణంగా భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న బోధనా పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి కెఎల్ విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.

# పిన్నెల్లిలో పొలం పిలుస్తుంది: ఎ.ఓ రామమ్మ



**మాచవరం, మేజర్ న్యూస్ :**
మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారిని కే. రామమ్మ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రామ్మమ్మ మాట్లాడుతూ పంట వేసిన రైతులు ఈ క్రింది తెలిపిన రైతు వాటాన్ని చెల్లించి మీ యొక్క పంటకు భీమా చేయించి చేయించాలని తెలిపారు. కంది పంటకు రైతు వాటాగా 40 రూపాయలు, మిరప పంటకు 360 రూపాయలు వరి పంటకు 80 రూపాయలు పత్తి పంటకు 1900 రూపాయలను మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ లో లేదా సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద చెల్లించాలని తెలిపారు. దీనికి చివరి తేదీ జూలై 31, వరి పంటకు మాత్రమే ఆగస్టు 15 వరకు చెల్లించవచ్చని తెలిపారు. అదే విధంగా ప్రత్తి పంటను పరిశీలించి రసం పీల్చే పురుగుల నివారణకు ఎకరానికి వేప నూనెను 1000 పి పి యం.ఒక లీటరు చొప్పున పిచ్చికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వ్యవసాయ శాఖ సిబ్బంది కె. అఖిల్ ,వై. ప్రభాకర్ రెడ్డి , గ్రామ రైతులు పాల్గొన్నారు.







# వీరుడా ఇక సెలవ్

- సుబేధార్ నాగేశ్రావు కు ఘన నివాళులు
- గ్రామస్తులు, బంధువుల కన్నీళ్లతో నివాళులు
- నాగేశ్వరావు కుటుంబానికి న్యాయం చేస్తాం
- శాసన సభ్యులు రామాంజనేయులు
- నల్గొండ ఆసుపత్రి సిబ్బంది నిర్వాహకంపై అక్కడి ముఖ్యమంత్రి కి పిర్యాదు చేస్తాం

**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధు వీరుడు, రోడ్డు ప్రమాదం లో మరణించిన ఆర్మీ సుబేధార్ ఉదయగిరి నాగేశ్వరావు కు ఆర్మీ సిబ్బంది, స్థానిక పోలీస్ లు, గ్రామస్తులు, బంధువులు ఘన నివాళులు అర్పించారు. మంగళవారం ఉదయం వరగాని గ్రామం లోని స్వగృహం వద్ద నాగేశ్వరావు భౌతికాయాన్ని సందర్శించిన ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రమాద వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం పై కుటుంబ సభ్యులు ఆయనకు వివరించారు. ఈ సందర్బంగా రామాంజనేయులు మాట్లాడుతూ దేశం కోసం పోరాడే సైనికుల పట్ల వారు వ్యవహరించిన తీరు పై రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలియపరిచి విచారణ జరిపిస్తామని కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. మా ప్రభుత్వం ద్వారా కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. అయన వెంట తహసీల్దార్ హేనప్రియ, పంచాయతీ కార్యదర్శి నాగయ్య, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

రాజస్థాన్ లోని బీకనీర్ 177 మీడియం రేజిమెంట్ సుబేదారులు బి వి రమణ, రవీంద్ర టీం సభ్యులు నాగేశ్వరావు పార్దివదేహం పై జాతీయ జెండా ఉంచి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్తిపాడు సీఐ జి శ్రీనివాసరావు, పెదనందిపాడు ఎస్ఐ మధు పవన్ లు నాగేశ్వరావు పార్దివాదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పిచారు. తదనంతరం నాగేశ్వరావు కుమారుడు వెంకట అభిషేక్ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు. తదనంతరం నాగేశ్వరావు, అభిషేక్ ల మృతదేహాలను ట్రాక్టర్ పై ఊరేగింపు స్మశాన వాటికకు తరలించారు. ఊరేగింపు గా వెళ్తున్న నాగేశ్వరావు, అభిషేక్ లకు గ్రామస్తులు వారిపై పూలు చల్లుతు చివరిసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు. గ్రామస్తులు నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తీరుపై చర్యలు తీసుకునే విధంగా అక్కడి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, దేశం కోసం పోరాడే సైనికుల పట్ల వారు వ్యవహరించిన తీరు దారుణం అని, మరలా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని శాసన సభ్యులు రామాంజనేయులు కు తోటి సైనికులు, బంధువులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు. స్మశాన వాటికలో గుంటూరు ఎస్పీ ఆఫిస్ ఆర్ ఎస్ఐ యేసురాజు తన సిబ్బంది తో గార్డ్ అఫ్ హానర్ నిర్వహించారు.

# గుంటూరు జిల్లాలో12 పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు

**మొదటిపేజి తరువాయి**

కావాల్సిన భవనాలపై కూడా ప్రభుత్వం స్పందించి, రాష్ట్రవ్యాప్తంగా 417 నూతన భవన నిర్మాణాలకు అనుమతులను మంజూరు చేస్తూ, 2025 జూలై 7న, గ్రామీణాభివృద్ధి కమిషనర్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి విభాగానికి ఉత్తర్వులను జారీ చేసిందని. కేంద్రమంత్రి వివరించారు. అందులో భాగంగా గుంటూరు జిల్లాకు కూడా 12 నూతన భవనాలను మంజూరు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ భవనానికి రూ. 32 లక్షల నిధులు మంజూరయ్యాయి ఇందులో రూ. 25 లక్షలు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం నుండి, మిగిలిన రూ. 7 లక్షలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి విడుదల చేయనున్నారని పెమ్మసాని పేర్కొన్నారు. ఈ రెండు పథకాల నిధుల సమన్వయంతో గ్రామీణ అభివృద్ధికి గట్టి బలం చేకూరనుందని వివరిస్తూ, ప్రజా సంక్షేమానికి మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు సంసిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఈ నూతన భవన నిర్మాణాలకు అనుమతులు, నిధులను కేటాయిస్తూ సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, కమిషనర్ అండ్ డైరెక్టర్ వి ఆర్ కృష్ణ తేజ కి పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు .

**భవనాల వివరాలు**

గుంటూరు జిల్లాలోని పొన్నూరు నియోజకవర్గానికి చెందిన చెబ్రోలు మండలంలోని నారా కోడూరు,, పొన్నూరు మండలంలోని కట్టెంపూడి, వీఎన్ పాలెం, పెదకాకాని మండలంలోని వెంకటకృష్ణపురం.

మంగళగిరి నియోజకవర్గం, దుగ్గిరాల మండలంలోని వీర్లపాలెం, మోరంపూడి.

తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలంలోని దొంతలూరు, కుంచవరం, సోమసుందరపాలెం.

తాడికొండ నియోజకవర్గం, మెడికొండూరు మండలంలోని భీమినేని వారిపాలెం.ప్రతిపాడు నియోజకవర్గం, పెదనందిపాడు మండలంలోని నాగభైరవారిపాలెం, తిమ్మాపురం. గ్రామపంచాయతీ భవనాలను సరికొత్త టెక్నాలజీతో నిర్మిస్తారు.

# తాగునీటి రిజర్వాయర్లను శుద్ధి చేయాలి

## నగర కమిషనర్ పోలీస్ శ్రీనివాసులు వెల్లడి

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని త్రాగునీటి రిజర్వాయర్లను నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తూ షెడ్యూల్ మేరకు శుభ్రం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లాడ్జి సెంటర్ లోని హెచ్ఎల్ఆర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని త్రాగునీటి రిజర్వాయర్లను షెడ్యూల్ ప్రకారం శుభ్రం చేయాలని, శుభ్రం చేయడానికి ముందు, తర్వాత ఫొటోలను తీయాలన్నారు. ప్రస్తుతం శుభ్రం చేసిన తేదీ, తదుపరి శుభ్రం చేయాల్సిన తేదీలను బోర్డ్ ల మీద ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో ఏ విధమైన సమస్యలు రాకుండా ఏఈల వారీగా భాధ్యత వహించాలన్నారు. రిజర్వాయర్ దగ్గర నుండి నీటిని సరఫరా చేసే సమయం, రిజర్వాయర్ పరిధిలోని టయిల్ ఎండ్ ప్రాంతాల్లో త్రాగునీటి శ్యాంపిల్స్ తీయాలని ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. హెచ్ఎల్ఆర్ పరిసరాల్లో పిచ్చి మొక్కలు ఉండడం, స్క్రాప్ అడ్డదిడ్డంగా ఉండడం గమనించి, రిజర్వాయర్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.




# కోట్లు కొట్టేస్తా.. ఐపీ పెట్టేస్తా..!

**మొదటిపేజి తరువాయి**

గుంటూరు జిల్లాలో ఎంతోమంది రూ.కోట్లలో పోగొట్టుకున్నారంటే అతిశయోక్తి కాదు. తాము దాచుకున్న సొమ్ము తిరిగి రాదని అమాయకులు పలువురు నిస్సహాయతతో నీరుగారి పోతున్నారు. జిల్లాల్లో అనుమతులు లేని ప్రైవేట్ చిట్టీలు నడపరాదని తెలిసిన కొంతమంది యథేచ్ఛగా నమ్మకంగా రోజువారి, వారం, 15 రోజులు, నెలవారి చిట్టీలను నడుపుతున్నారు. ఇలా గతంలో ఎంతోమంది చిట్టిలను నడిపి కొల్లగొట్టిన సొమ్మును బినామీల పేరుపై మార్చి, నష్టాల పేరుతో ఐపీలు పెట్టారు.. నేటికీ పెడుతున్నారు కూడా. అంతేకాకుండా బడా వ్యాపారులు, వడ్డీ వ్యాపారులు పేద మధ్యతరగతి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నమ్మిన వారి దగ్గర నుంచి రూ.లక్షలు తీసుకుని ఐపీ నోటీసులతో అడ్డంగా డబ్బులు కూడబెట్టుకుంటున్నారు. చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని ప్రజల రక్తాన్ని జలగల్లా మాదిరి పీల్చేస్తున్నారు. కూడ పెట్టుకున్న సొమ్మును నమ్మినోడే దోచుకుంటే ఏం చేయాలో తెలియని దుస్థితిలో అమాయకులు లబోదిబోమంటున్నారు. తమ కష్టార్జితాన్ని ఇవ్వాలని వెళ్తే ఐపీ నోటీసులు ఇంటికి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉక్కుపాదం మోపరా..?**

అమాయక ప్రజలు రాత్రిం బవళ్లు సంపాదించిన సొమ్మును గద్దల్లా ఎగురవేసుకుపోతున్న మోసగాళ్లపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చట్ట వ్యతిరేకంగా ప్రైవేట్ చిట్టీలను, వడ్డీ వ్యాపారాలను, ప్రైవేట్ ఫైనాన్స్లను నడుపుతూ కోట్లు కొల్లగొడుతున్న నమ్మకద్రోహులపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే ప్రైవేట్ చిట్టీలు, ఫైనాన్స్ కంపెనీలపై గతంలో టీడీపీ ఆట కట్టించింది. ప్రస్తుతం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో ఎంతోమంది అమాయకులు ప్రైవేట్ చిట్టీల రూపంతో, అధిక వడ్డీల పేరుతో ఆశపడే అమాయకుల కష్టార్జితాన్ని రూపాయి పెట్టుబడి లేకుండా దోచుకుంటున్నారు. పల్నాడు, గుంటూరు లో ఇటువంటి చట్ట వ్యతిరేక వ్యాపారాలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం, పేదల సొమ్ముకు భరోసా కల్పించాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఎంతైనా ఉంది.

**ఉమ్మడి జిల్లాలో కొన్ని ఐపీ దాఖలకు సిద్ధం...?**

పల్నాడు జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో ప్రైవేట్ చిట్టీలు, వడ్డీ వ్యాపారంతో కోట్లు గడించిన ఒకరు రూ.5 కోట్ల వరకు ఐపీ దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ఆ ఏరియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. విషయం తెలుసుకున్న చిట్టీ సభ్యులు, వడ్డీలకు ఇచ్చిన ప్రజలు సదరు వ్యక్తి చుట్టూ తమ డబ్బుల కోసం ప్రదక్షిణలు చేస్తున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. సుమారు ఐదు రూ.కోట్ల వరకు కొల్లగొట్టి తమ కుటుంబీకుల పేరుతో ఆస్తులు కూడబెట్టి నష్టాల్లో కూరుకున్నట్లు ఐపీకి సిద్ధమవుతున్నట్లు బాధితులు వాపోతున్నారు. అదే తరహాలో గుంటూరు లో ఒక బట్టల వ్యాపారి, రైస్ మిల్ వ్యాపారి, పెట్స్ వ్యాపారి తో పాటు మరికొందరు వ్యక్తుల వద్ద చిట్టీలు, అప్పులు ఇచ్చినవారు ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉండిపోతున్నారు.

## ఇళ్ల పట్టాల పేరుతో లబ్ధిదారులను మోసం చేసిన వైసిపి - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల ముందు వైసిపి జగనన్న కాలనీ పేరుతో ప్రజలను మోసం చేసిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నల్లచెరువు 19వ డివిజన్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనేకమంది ప్రజలు గత ఎన్నికల ముందు వైసిపి నేతలు తమకు జగనన్న కాలనీలో ప్లాట్లు అందిస్తున్నాం అని చెప్పి పత్రాలు అందజేశారు కానీ స్థలం ఎక్కడ ఉన్నదో చూపించలేదని తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కోరారు. అదేవిధంగా టిడ్కో ఇళ్ల కేటాయింపులో వైసిపి నేతలు అక్రమాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా నల్లచెరువు జీరో లైన్లో శానిటేషన్ అధ్వానంగా ఉండటంపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైన సందర్భంగా ఒక మంచి కార్యక్రమంతో ప్రజలలోకి వెళ్తున్నాము. ప్రజల నుండి పెద్ద ఎత్తున అనూహ్య స్పందన లభిస్తుంది. ప్రజలే మాకు ఘన స్వాగతం పలికి తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారే ఆనందంతో చెప్తున్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు.వైసీపీ నేతలు అనేక రూపాల్లో మోసాలకు పాల్పడుతున్నారు.

# ప్రజల గుండె చప్పుడే వైయస్సార్ : డాక్టర్ అశోక్ కుమార్





**మాచవరం మేజర్ న్యూస్ :** ప్రజల గుండె చప్పుడు వైయస్సార్ అని వైసిపి రాష్ట్ర వైద్యుల విభాగము అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. మాచవరం మండలం వైసిపి పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మాచవరంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలలులేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కేకును కట్ చేసి వైయస్సార్ అభిమానులకు పంచారు. మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ సంక్షేమ పథకాలు ఆయన పాలన స్వర్ణ యుగం అని ఆయన అన్నారు. జడ్పిటిసి జే శివ యాదవ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో రైతులు, ప్రజలు ఆయనను గుర్తు పెట్టుకునే విధంగా అనేక సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా రాజకీయాలకతీతంగా అందరికి అందించడం జరిగిందని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ, 108, ఆరోగ్యశ్రీ అనేక సంక్షేమ పథకాలు అందరం అందించడం జరిగిందన్నారు. మాచవరం మేజర్ గ్రామ సర్పంచ్ మాజీ సైనికులు రాగిడి నరేష్ మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మద్దు ప్రసాద్, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్ ,మాజీ మండల కన్వీనర్ గుర్రం గురువారెడ్డి, ఎంపీటీసీ 1 చిటిప్రోలు గురవయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మహమ్మద్ జానీ, మాజీ సొసైటీ పర్సన్ ఇంచార్జ్ అంబటి కోటయ్య, మారం బ్రహ్మారెడ్డి, శ్యామ్, ఎం. చిన్న ఆంజనేయులు , పూర్ణచంద్రరావు,అనిల్ కుమార్, కిషోర్, అయ్యప్ప, రవి, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయవాదిపై దాడిని ఖండించిన న్యాయవాదులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నాలుగు న్యాయస్థానాల్లో విధులను బహిష్కరించి, న్యాయదేవత విగ్రహం వద్ద తమ నిరసనను వ్యక్తం చేస్తు నినాదాలు చేశారు. న్యాయవాదుల ఐక్యత వర్ధిల్లాలి, హైకోర్టు న్యాయవాది కోటిపల్లి అయ్యప్ప పై జరిగిన హత్యాప్రయత్నం ను ఖండించండి, ఈ సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని... అంటూ నినాదాలు చేశారు. కక్షీ దారుల తరుపున న్యాయసేవలు అందిస్తున్న వారిపై ప్రత్యర్థులు న్యాయవాది పై హత్యాప్రయత్నం చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి బార్ అసోసియేషన్ డిమాండు చేసింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు చిన్నం మణి బాబు, కార్యదర్శి బయ్యవరపు నరసింహారావు, సబ్ కోర్ట్ కార్యదర్శి జానీ ఖాజావలి, జూనియర్ ఎక్జిక్యూటివ్ తవ్వా హరనాథ్ ,న్యాయవాదులు చిట్టా విజయ భాస్కరరెడ్డి, చలువాది చిన సత్యనారాయణ, సయ్యద్ అబ్దుల్ రహీమ్, కొల్లా వెంకటేశ్వరరావు, రాజవరపు శివ నాగేశ్వరరావు, రాజవరపు నరసింహారావు, దివ్వెల శ్రీనివాసరావు, రాజశేఖరుని గోపాలకృష్ణమూర్తి, చావా బాబురావు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, బూతుకూరి రామిరెడ్డి, బొక్కా సంగీతరావు, లేళ్ల సాంబిరెడ్డి, బాదరబోయిన వెంకటేశ్వర్లు, గంటా వెంకట శివ పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం





**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజిపి శహరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సూచనలతో పోలీసు సిబ్బందికి ఉచిత హెల్త్ చెకప్ శిబిరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించబడింది ఈ ఉచిత వైద్య శిబిరం మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నరసరావుపేట వారి సహకారంతో నిర్వహించబడింది. ఈ ఉచిత వైద్య శిబిరం ది. 08.07.2025 వ తేదీ నుండి 18.07.2025 వ తేదీ వరకు నిర్వహించనున్నారు శిబిరం ఉదయం 6:30 గంటలకు ప్రారంభమై పోలీసు సిబ్బందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు అందించాయి. ఈ శిబిరంలో సుమారు 100 మంది పోలీసు సిబ్బంది పాల్గొని బీపీ, కొలెస్ట్రాల్, షుగర్, ఈసీజీ, కిడ్నీ, లివర్ ఫంక్షన్ టెస్టులు వంటి కీలక వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీసుల ఆరోగ్యం అనేది సమాజ ఆరోగ్యానికి ప్రతిబింబం. వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరు వృత్తిపరమైన ఒత్తిడి, నిద్రలేమి, అధిక శారీరక శ్రమ వంటి అంశాలు పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నందున, ఇలాంటి హెల్త్ చెకప్ శిబిరాలు అత్యంత అవసరం ఈ తరహా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగించాలనే లక్ష్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేయబడింది ఈ ఆరోగ్య శిబిరంలో మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, అలాగే పోలీసు శాఖ వైద్యురాలు డాక్టర్ ఎస్. వాసవి పాల్గొన్నారు.

# బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 'నాట్స్' రూ.85 లక్షల విరాళం


- ముగిసిన నాట్స్ 8వ తెలుగు సంబరాలు
- హాజరైన సినీ, రాజకీయ ప్రముఖులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**
హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి.. ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్)రూ. 85 లక్షల (లక్ష డాలర్ల) విరాళం అందచేసింది. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం టంపాలో నాట్స్ 8వ తెలుగు సంబరాల ముగింపు రోజైన ఆదివారం(ఈ నెల 6న) ఈ విరాళాన్ని ఆసుపత్రి ఛైర్మన్ , సినీనటులు నందమూరి బాలకృష్ణకు.. నాట్స్ మాజీ అధ్యక్షుడు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, నాట్స్ సభల కన్వీనర్ గుత్తికొండ శ్రీనివాస్, బోర్డు ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షులు మందాడి శ్రీహరి, మాజీ అధ్యక్షుడు మదన్ పాములపాటి చేతులమీదుగా అందచేశారు. బాలకృష్ణ–వసుంధర దంపతులను జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించారు. సంగీత దర్శకుడు థమన్ బృందంతో కలిసి బాలకృష్ణ పాటలు పాడి అలరించారు. నటీమణులు జయసుధ, మీనా, శ్రీలీలను నాట్స్ ప్రతినిధులు సత్కరించారు. ఎన్టీఆర్ గ్లోబల్ లిటరేచర్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 'శక పురుషుడు' పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నటుడు విక్టరీ వెంకటేష్, ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, గౌతు శిరీష, వసంత కృష్ణప్రసాద్, చదలవాడ అరవింద బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటలతో రైతు ఆర్థిక ప్రగతి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్ :**
ఉద్యానవన పంటల సాగుతో రైతులు ఆర్థిక ప్రగతి సాధిస్తారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. ఎంఎన్ఆర్ఇజిఎస్, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పండ్ల మొక్కల నాటే కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరై పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి నిధులతో పేద రైతుల పొలాల్లో ఉద్యానవన పంటలు వేయాలని ప్రభుత్వం సంకల్పించింది అన్నారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం దిశగా ముందుకు సాగుతుందని, వినుకొండ నియోజకవర్గం లో 850 ఎకరాల్లో పంటలు సాగు చేయడం సంతోషకరమన్నారు. ఉపాధి నిధులతో పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. ఉద్యానవన పంటలతో మంచి దిగుబడి, లాభాలతో రైతు ఆర్థిక ప్రగతి సాధిస్తాడని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# కంటెపూడి గ్రామంలో పండ్ల తోటల మొక్కలు నాటిన కన్నా

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సత్తెనపల్లి మండలం, కంటెపూడి గ్రామం లో పండ్ల తోటల మొక్కలు నాటే కార్యక్రమం లో సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు రాష్ట్రం లో మొత్తం 25 వేల ఎకరాలలో ఒకే రోజు నిబంధనల ప్రకారం అర్హత వున్న రైతు పొలములలో మెక్కలు నాటె కార్యరాక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మన జిల్లాలో ఈరోజు 600 వందల ఎకరాలలో ఫ్రూట్ ప్లాంట్స్ నాటటం జరిగింది. మన మండలంలో అర్హత వున్నా ఇంట్రెస్ట్ వున్నా రైతులను గుర్తించి వారికి నచ్చిన ఫ్రూట్ మెక్కలకు ప్రతిపాదనలు తయారుచేసి పరిపాలన అనుమతులు తీసుకోని ఈరోజు మొత్తం 34 ఎకరాలలో ప్లాంటింగ్ చేయడం జరిగిందన్నారు. మండలంలో కంటేపూడి గ్రామములో తెల్లూరి ముకుందా రెడ్డి పొలములో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ నిమ్మ మొక్కలు నాటడం జరిగింది. ఈ మొక్కలు నాటిన తరువాత రైతుకి ప్రభత్యము నుండి వచ్చే బెనిపిట్స్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అళ్ల అమరేశ్వరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు, సొసైటీ ప్రెసిడెంట్ కట్ట రమేష్, మండల నాయకులు మదమంచి రాంబాబు,అళ్ల సాంబయ్య, ఏపీడి పి. వి. నారాయణ, జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ శిరీష, ఈసీ హరిత,టీఏ లు,ఎఫ్ ఏ కరసాల శ్రీనివాసరావు, వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చింతలపూడి గ్రామంలో సబ్సిడీపై నిమ్మ మొక్కలను నాటిన మండల అధికారులు





**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 20 25 బి 26 ఆర్థిక సంవత్సరంలో రైతులకు 100% సబ్సిడీతో పండ్ల తోటల పెంపకం కార్యక్రమాన్ని దుగ్గిరాల మండలంలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పండ్ల తోటల పెంపక కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతలపూడి గ్రామంలో పేరం భాస్కరరావు కు చెందిన 80 సెంట్లులో. నిమ్మ ముక్కలను నాటారు .దుగ్గిరాల మండలానికి 20 ఎకరాలు హార్టికల్చర్ పనులను మంజూరు తీసుకోవడం జరిగిందని ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు తెలిపారు. దుగ్గిరాల మండల0 లోహార్టికల్చరల్ పనులను మంజూరు తీసుకున్న పెనుమూలి, చింతలపూడి ,చిలువూరు ,తుమ్మపూడి ,శృంగారపురం దుగ్గిరాల, రేవేంద్రపాడు పాడు గ్రామాలలో 10 ఎకరాల వరకు మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టారు . చింతలపూడి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఎంపీపీ షేక్ జబీన్, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, సర్పంచ్ రామకృష్ణ ,పంచాయతీ కార్యదర్శి మణికంఠ ,ఉపాధి హామీ ఎపిఓ మధుబాల ,ఉపాధి హామీ సిబ్బంది ,గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది మనసున్న ప్రభుత్వం

- ఏడాది పాలనలోనే అన్ని వర్గాలకు మేలు
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :**
ఇది మనసున్న ప్రభుత్వమని, నిరుపేదల తలరాతలు మార్చే ప్రభుత్వమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన–మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆరో వార్డు రైలుపేటలో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలను స్థానికులకు అందజేసి.. ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాల గురించి వివరించారు. ప్రతి పథకం తమ జీవితాలను మార్చే వెలుగు రేఖ అని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారుల నుంచి వృద్ధులకు వరకు తమకు అందిన పథకాల గురించి ఎమ్మెల్యే నసీర్ అడగకుండానే వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైలుపేట ప్రాంతంలో అడుగుపెట్టాలంటే దుర్భరంగా ఉండేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిస్థితులను పూర్తిగా మార్చేశామని తెలిపారు. గుంతల రోడ్లకు మహర్దశ తీసుకొచ్చామని, వీధి లైట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. మంచినీటి సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని వెల్లడించారు. ఇవే కాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తల్లికి వందనం, పింఛన్ల పెంపు, కార్పొరేషన్ లోన్లు అందిస్తున్నామని తెలిపారు. ఇదే కాకుండా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జాబ్ మేళా ద్వారా సుమారు వెయ్యి మంది నిరుద్యోగులకు బతుకు బాట చూపించామని చెప్పారు. అందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఇది మనసున్న ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, రాజా మాస్టర్,కార్పొరేటర్ సమత, శ్రీను నాయక్, పూర్ణ సింగ్, పోతురాజు చంద్ర శేఖర్,బాజీ మాస్టర్, మస్తాన్ రెడ్డి, కొనకల్ల సత్యం,ఫిరోజ్, గంట కిరణ్, లోకేష్, కొత్తూరి వెంకట్, వలి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## డిపో గ్యారేజీని సందర్శించిన డీపీటీఓ అజిత కుమారి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా డీపీటీఓ అజిత కుమారి మంగళవారం నరసరావుపేట డిపో గ్యారేజీని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా గ్యారేజీ సిబ్బంది అందరూ కలిసి డీపీటీఓ ని ఘనంగా సన్మానించారు. అనంతరం అజిత కుమారి షెడ్యూల్–3 బస్సును పరిశీలించి, గ్యారేజీ కార్మికులతో కలిసి రోడ్ టెస్ట్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు సన్నాహాలు చేయాలని డీపీటీఓ ఆదేశించారు. ఈ నేపథ్యంలో, అన్ని బస్సులను సమర్థవంతంగా నిర్వహించడానికి, అవసరమైన స్పేర్ పార్ట్స్ సమకూర్చుకోవడానికి, మరియు బస్సులు రోడ్డుపై బ్రేక్‌డౌన్ కాకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్యారేజీ కార్మికులు వాహనాల నిర్వహణను ఉత్తమంగా నిర్వహిస్తామని డీపీటీఓకు హామీ ఇచ్చారు.

## దుర్గిలో ఘనంగా జననేతకు 76వ జయంతి వేడుకలు



**దుర్గి మేజర్ న్యూస్:**
పల్నాడు జిల్లా దుర్గి మండల కేంద్రమైనలో దివంగత ముఖ్యమంత్రి వై. యస్. రాజశేఖర రెడ్డి 76వ జయంతిని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి భారీ కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వెలిదండి గోపాల్ మాట్లాడుతూ గుండె జబ్బులతో బాధపడుతున్న పేదల కోసం ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన వై. యస్. ఆర్. పేదల ఆశాజ్యోతి,జలయజ్ఞం ద్వారా రైతులకు నీటి సరఫరా అందించి జలయజ్ఞ ప్రధాతగా నిలిచారుఅని అన్నారు. తోటకూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల మనసు గెలిచిన మహానేత వై. యస్. ఆర్. రాజకీయ రంగంలో రాజులకే రాజు. ఆయన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయి అని తెలిపారు. మరియు బుచ్చిబాబు మాట్లాడుతూ వై. యస్. ఆర్ అందించిన ప్రజాపాలనకు ప్రజల్లో చెరగని ముద్ర ఉంది. ఆయన మరణం గాని తెలుగు ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అని పేర్కొన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా వై. ఎస్. జగన్ ప్రజా సంక్షేమానికి అంకితంగా పనిచేస్తున్నారు,ఆయన నాయకత్వాన్ని కొనసాగించే బాధ్యత యువతపై ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెలిదండి గోపాల్, వైసీపీ మండల కన్వీనర్ ఉన్నం వెంకటేశ్వర్లు యువజన విభాగ కన్వీనర్ యగటీల బుచ్చిబాబు, తోటకూర వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘ గుంటూరు రూరల్ మండలం అధ్యక్షులుగా యేసు బాబు నియామకం



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా నేలపాటి.ఏసుబాబు నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఏసు బాబు మాట్లాడుతూ గుంటూరు రూరల్ మండలం అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. నాకు ఈ బాధ్యత అప్ప చెప్పినందుకు సంఘ నియమాలకు కట్టుబడి నిరంతరం సంఘ అభివృద్ధికి వచ్చేస్తానని రూరల్ గ్రామాల్లో ఉన్న దళితులు,ప్రజల యొక్కసమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానన్నారు. అలాగే డాక్టర్" బి. ఆర్. అంబేద్కర్ ఆశ సాధన కోసం నిరంతరం పాటుపడతానన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రజల సమస్యల మీద నిరంతరం పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## సమగ్ర ప్రణాళికతో నగరాభివృద్ధి

- ఆటోనగర్‌లో సౌకర్యాలు కల్పించాలి
- జీజీహెచ్‌కు దాతల సహకారం అభినందనీయం
- డీఆర్సీ సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆటోనగర్ ప్రాంతం ఎందరో కార్మికులకు గుండెవంటిది. ఇక్కడ వందల మంది కార్మికులు తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వం ఆటోనగర్ ను గాలికొదిలేసింది. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మంచినీటి సౌకర్యం, శానిటేషన్, అవసరమైన రుణాలు వంటి సౌకర్యాలు కల్పించాలి. దీని కోసం సరైన ప్రణాళికలు రూపొందించాలి. నిధులు ఎక్కువగా కేటాయించాలి. అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కోరారు. గుంటూరులోని కలెక్టరేట్ లో మంగళవారం నిర్వహించిన డీఆర్ సీ సమావేశంలో గుంటూరు నగరాభివృద్ధిపై ఎమ్మెల్యే సమగ్ర ప్రణాళికను సమావేశం ముందుంచారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేశ్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, వెస్ట్ ఎమ్మెల్యే గళ్లా మాధవి, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్న సమావేశంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి దాతల చేయూత బాగుందని, ఇప్పటి వరకు తాము పిలుపునిచ్చిన వెంటనే ఎందరో దాతలు స్పందించారని తెలిపారు. తద్వారా నూతన బిల్డింగ్ నిర్మాణాలు, వైద్య పరికరాలు సమకూర్చుకోగలుగుతున్నామని వెల్లడించారు. దీంతోపాటు ప్రభుత్వం అందించే నిధులను సమగ్రంగా వినియోగించుకుని శాశ్వత ప్రాతిపదికన వైద్య సేవలందించేలా ప్రణాళికలు రూపొంచాలని సూచించారు. అదే సమయంలో వెల్ఫేర్ సెంటర్ లో చేపట్టిన నిర్మాణాలను త్వరగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇవి అందుబాటులోకి వస్తే పేదలకు మరింత మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. ఆటోనగర్ లో శానిటేషన్ మెరుగుపరిస్తే కొత్త దుకాణాలు ఏర్పాటు చేస్తారని, దీనికి నిధులు కేటాయించాలని కోరారు. ఇక్కడ పని చేసే వారు ఇప్పటికీ మంచినీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక అవసరమని వివరించారు.

## రక్తహీనతను నిర్మూలనకు కృషి చేయాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆశాడేని పురస్కరించుకొని జిల్లా మలేరియాధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం తెనాలి పట్టణములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంబంధిత వైద్యాధికారులతో కలిసి ఆశ వర్కర్లు రక్తహీనతను నిర్మూలనకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను నిర్ణీత మోతాదులలో అందించాలని కోరారు. అనంతరం కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రక్తహీనత మరియు డెంగ్యూ నివారణ మాసోత్సవముల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. డెంగ్యూ వ్యాధి దోమ కాటు వలన ఒకరి నుంచే ఒకరికి వ్యాప్తి చెందుతుందని, దోమల నియంత్రణలో ప్రజల అవగాహన కలిగించుకొనుట ద్వారా ఈ వ్యాధులను సులభంగా అరికట్టవచ్చునని తెలిపారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు, దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను గురించి వివరించారు. అనంతరము నందులపేట వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిలో మూడు రకాలు ఉంటాయని మొదటగా డెంగ్యూ ఫీవర్ వస్తుందని దీనిలో లక్షణాలు వివరిస్తూ సరైన కాలంలో చికిత్స తీసుకోవాలని సూచించారు. అశ్రద్ధ చేసినా లేక సొంత వైద్యము వల్ల రక్తస్రావము బాగా జరిగి రోగి షాక్ సింగ్రోమ్ లోకి వెళ్లి ప్రమాదములకు గురవడం జరుగుతుందని తెలిపారు. జ్వరం వచ్చినట్లయితే సమీపంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కానీ, ప్రభుత్వ ఆసుపత్రులలో కానీ వైద్యుల సలహా పై తగు పరీక్షలు, నిర్ధారణ ,మరియు మందులు ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే డెంగ్యూ వ్యతిరేక నివారణపై ఆరోగ్య విస్తరణాధికారి అందె బాల చంద్రమౌళి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, గుంటూరు సబ్ యూనిట్ అధికారి సూధశివ గణేష్, ఫైలేరియాఎస్. హెచ్.ఐ. గుద్దంటి రవికుమార్, డిపిఎమ్ఓ శ్యామ్,సూపర్వైజర్స్ దీపాలశ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు, తిరువీధుల శివరాంప్రసాద్,క్షయవ్యాధి సూపర్వైజర్ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ సయ్యద్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.





## పేపర్ బొకేలతో ఆహ్వానం పలికేందుకు సిద్ధమైన విద్యార్థునులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0కు తల్లులకు స్వాగతం పలికేందుకు పేపర్ బొకేలతో విద్యార్థు నులు సిద్ధంగా ఉన్నారు.. మెగా పేరెంట్ టీచర్ మీటింగు లో పాల్గొనేందుకు వస్తున్న తల్లులకు స్వాగతం పలకటానికి పేపర్ తోతయారు చేసిన పేపర్ బొకేలతో చూడ ముచ్చట గొలుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ను జయప్రదం చేసేందుకు దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థు నులు ఉపాధ్యాయుల సహాయ సహకారాల తో పేపర్ బొకేలను తయారుచేసి స్వాగతం .పలికేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ . శోభా దేవి ఆధ్వర్యంలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, గ్రంథాలయం దగ్గర దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చుక్కా చంద్రపాల్ హాజరై రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్, పీసీసీ కార్యదర్శి మాదం శెట్టి వేదాద్రి, నాయకులు షేక్ చాంద్ భాషా, బీసీ సెల్ నాయకులు మంగల పూరి శంకర్, మండల నాయకులు షేక్ ఆరిఫ్, కొరబండ ఆంటోనీ, కోట ఆనంద్, జెట్టి శేఖర్, డేవిడ్, గుజ్జర్లపూడి అబ్రహం, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 120 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ




**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దుర్గి మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్ లోని 10వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో మొత్తం 120 మంది విద్యార్థులకు ఈ విద్యా సామగ్రి అందించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ హనుమంతరావు మాట్లాడుతూ వాసవి యూత్ సేవలు అభినందనీయం అన్నారు. క్లబ్ అధ్యక్షుడు పలుచూరి నాగేశ్వరరావు, సెక్రటరీ టెంపర్ శ్రీను, ఉపాధ్యాయులు అనంతరామయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్‌లో తెలుగు వాసులతో ఎమ్మెల్యే డా.చదలవాడ సమావేశం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
ఈ రోజు నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అమెరికాలో డల్లాస్ నగరంలో ప్రవాసాంధ్రులతోసమావేశమయ్యారు.స్థానికంగా నివసిస్తున్న తెలుగు వారంతా ఆయనకు ఘన స్వాగతం పలికారు.వారి ఆహ్వానానికి స్పందిస్తూ ఒక ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలోకి ప్రవేశించింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు శుభ దిశగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి అని చెప్పారు ప్రవాసులు రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చేకూరి కేసీ,ఎద్దువీరు,చింతమనేని సుధీర్ కొండపల్లి చందు చాలసాని కిషోర్ పాల్గొన్నారు.

## రైతులందరూ పంట నమోదు చేయాలి : ఎం ఏ ఓ. ఆర్ .విజయ్ బాబు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు, కంఠంరాజు కొండూరు, గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఆర్. విజయబాబు నిర్వహించారు. ఈ సమావేశంలో. విజయ్ బాబు మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాల్సిందిగా రైతులకు తెలియజేశారు. కౌలు రైతులు సిసిఆర్సి కార్డులు పొందవలసిందిగా తెలిపారు .పంటల భీమా కొరకు రైతులు వరికి ఎకరానికి 800 రూపాయలు ప్రీమియం చెల్లించి ,ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కొరకు నమోదు చేయవలసిందిగా తెలియజేశారు. అన్నదాత సుఖీభవ పథకం కొరకు అభ్యర్థనలు జులై 10వ తేదీ లాగా రైతు సేవ కేంద్రాల్లో రైతులు నమోదు చేసుకోవాల్సిందిగా. వ్యవసాయ అధికారి విజయ్ బాబు తెలియజేశారు.

## సత్తెనపల్లిలో ఘనంగా మాజీ సీఎం రాజశేఖరరెడ్డి జయంతి





**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జన్మదినోత్సవ వేడుకలను మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి స్థానిక పార్టీ కార్యాలయం లో వైయస్సార్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం 13వ వార్డు పార్క్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ర్యాలీగా వెళ్లి గ్రంథాలయం వద్ద, తాలూకా సెంటర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించి, ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. 16వ వార్డు గచ్చు బావి సెంటర్ వద్ద, అచ్చంపేట గేట్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలవేశారు. నివాళులర్పించారు. స్థానిక పరివర్తన ఆశ్రమం నందు, మల్లమాంబ వృద్ధాశ్రమం నందు, ఆదరణ ఆశ్రమ నందు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డు ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ న్యాయవాది చిట్టా విజయభాస్కరరెడ్డి స్థానిక గ్రంథాలయం సెంటర్లో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## మిస్సింగ్ కేసులో పది మంది ఆచూకీ గుర్తింపు



**గుంటూరు జిల్లా క్రైం మేజర్ న్యూస్:** గుంటూరు పట్టణం, కొబాల్డ్ పేట, 6వ లైనులో నివాసము ఉండే సయ్యద్ సందానీ కి, అతని భార్య కరీమూన్ కు గత కొంత కాలముగా ఇంటిలో మనస్పర్ధలు కారణంగా గొడవలు జరుగుచున్నవి. అలాగే అదే బిల్డింగ్ లో పై పోర్షన్ లో నివాసం ఉండే షేక్ చిన్న బాజీకి, భార్య రజియా కు కూడా గత కొంత కాలముగా ఇంటిలో చిన్న చిన్న గొడవలు జరుగుచున్నవి. రజియా చెల్లెలు కుడా తన భర్తతో మనస్పర్ధలు ఉండి వచ్చి ఇక్కడే తన కుమార్తె తో కలసి కొద్ది రోజులుగా ఉంటుంది. కరీమూన్, రజియా మరియు సైదాభీ లు తమ భర్తలతో మనస్పర్ధలు ఉండుట వలన ఎక్కడికైనా వెళ్ళిపోయి పని చేసుకుంటూ బ్రతుకుదాము అని నిర్ణయించుకుని ది. 02.07.2025 వ తేదీన మద్యాహ్నం సుమారు 12.40 గంటల సమయములో కొబాల్డ్ పేట నుండి కరీమూన్ తన ముగ్గురు మగ పిల్లలను, రజియా తన ముగ్గురు పిల్లలను మరియు సైదాభీ తన యొక్క ఒక కుమార్తె ను వెంట బెట్టుకుని వెళ్ళిపోయినారు. అయితే పై వ్యక్తులు కనిపించడం లేదని కరీమూన్, రజియా ల భర్తలు ద పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇవ్వగా పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు గ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు. కేసు దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సిబ్బంది ఏఎస్ఐ అంటోనీ, హెడ్ కానిస్టేబుల్స్ ప్రసాదరావు, కోటేశ్వరరావు, నరసింహారావు మరియు కానిస్టేబుల్ మాణిక్యరావుల సహాయముతో హైదరాబాద్ చర్లపల్లి ఏరియా లో ఉన్న మిస్సింగ్ పర్సన్స్ సయ్యద్ కరీమూన్ ను, ఆమె ముగ్గురు మగ పిల్లలు మొహమ్మద్ షాహీద్ వయస్సు: 9 సం:, అబ్దుల్ సలీం వయస్సు: 7 సం:, అబ్దుల్ హాఫీజ్, వయస్సు: 5 సం: లను, షేక్ రాజియాను, ఆమె ఇద్దరు మగ పిల్లలు ముస్తఖాన్ వయస్సు: 8 సం:, ముజాంబీర్ వయస్సు: 7 సం:, ఒక అమ్మాయి మెహరీన్ ఫిర్ దోస్ వయస్సు: 4 సం: లను మరియు షేక్ సైదాభీ ని, ఆమె కుమార్తె సమీరా వయస్సు: 12 సం: లను మొత్తం పది మంది వ్యక్తులను ట్రేస్ చేసి పట్టాభిపురం పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం అయినది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సిఐతో పాటు సిబ్బందిని అభినందించారు.

# పూర్వ విద్యార్థుల అల్యూమినియం అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పురస్కారాలు

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు ఏటి అగ్రహారం లోని ఎస్.కె బి.బిఎం హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల అల్యూమినియం అసోసియేషన్ వారు కలిసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశం సందర్భంగా అసోసియేషన్ వారు ప్రతిభ గలిగిన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. అలాగే పాఠశాల గురించి వివరాలు అడిగి ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి మీకు తోడుగా మేమున్నాం అని పూర్వ విద్యార్థులు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా 2024 –25 విద్యా సంవత్సరానికి విద్యలో మరియు ఆటలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు 76 మందికి,నగదు పురస్కారాలు, మెమొంటోలు మరియు మెడల్స్,సర్టిఫికెట్స్ అందజేశారు. అంతేకాకుండా "ఒక విజేత ఆత్మకథ"అను కథనంతో ఉన్న ప్రేరణ కలిగించే పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కే.బి.బి.ఎం పూర్వ



విద్యార్థులు బి.ఎల్.శైలజ, మంజుష,నాగమణి,శీలం శ్రీనివాస రావు,కోవూరి కోటేశ్వరరావు,చెవుల శ్రీనివాస్, శ్యాం ప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ ఖాజావలి,అళ్ళ వీరభద్రం పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

▸ నగర కమిషనర్ ఆదేశం

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్లకు పేద ప్రజల నుండి విస్తృత స్పందన వస్తుందని, రోజు క్యాంటీన్లకు వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నందున అందుకు తగిన విధంగా మౌలిక వసతుల కల్పన చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పల్నాడు బస్టాండ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని 7 అన్న క్యాంటీన్లకు ప్రతి రోజు వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నందున వారికి ఆహారం, మౌలిక వసతుల కల్పనలో నోడల్ అధికారులు అక్షయపాత్ర సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించేలా, క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అక్షయపాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. క్యాంటీన్లలో శుభ్రమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంటీన్లలో ఆహార పదార్థాల నాణ్యత, సూచనలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని, క్యూఆర్ కోడ్ పై క్యాంటీన్ కి వచ్చే వారికి తెలియచేయాలన్నారు.




# చంద్రకాంత్‌ను అభినందించిన కమిషనర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాధికకు ఆర్థిక సహాయం అందించిన హైదరాబాద్ వాసి చంద్రకాంత్ కు అభినందనలు.. కమిషనర్ పులి శ్రీనివాసులు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జిజిహెచ్ ఎదుట జీవనోపాధి కోసం టిఫిన్ బండి పెట్టుకోవాలని కలెక్టర్ ని కోరిన అలవాల రాధికకు నగరపాలక సంస్థ కమిషనర్ స్థలం కేటాయించడంపై వివిధ మీడియా కథనాలకు స్పందించిన హైదరాబాద్ నివాసి సిహెచ్ చంద్రకాంత్ మంగళవారం నగర కమిషనర్ చాంబర్ లో రాధిక, తన కుమారుడు యశ్వంత్ కు రూ. 5 వేల నగదు, నూతన బట్టలు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత రాధికకు జిజిహెచ్ వద్ద పెట్టుకున్న టిఫిన్ బండి దగ్గర ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, రోజువారీ వ్యాపారం ఎలా ఉంది, యశ్వంత్ ఆరోగ్యంపై వివరాలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ రాధికకు ఏ సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. రాధిక సమస్యను మీడియా కథనాల ద్వారా తెలుసుకొని గుంటూరు వచ్చి ఆర్థిక సహాయం అందించిన చంద్రకాంత్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

# సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతర కృషి : ఏటుకూరి బ్రహ్మయ్య



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి దిన దినానికి లక్షసాధన జరుగుతున్న నేపథ్యంలో పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా అన్ని గ్రామాలలో అభివృద్ధిపై ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు మండల పరిధిలోని గారపాడు లో టిడిపి నేతలు విస్తృతంగా పర్యటించారు. మండల టిడిపి అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కుల మతాలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా అందరిని పలకరిస్తూ సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజల కొరకు ప్రవేశపెట్టిన పథకాల తీరును గ్రామస్తుల నుండి వారి వారి అభిప్రాయాలను సేకరించారు. అర్హులైన వారికి పథకాలు అందనిచో వారికి తగు న్యాయం చేయాలని స్థానిక నేతలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గల్లా బాబురావు, బెల్లంకొండ రాంగోపాల్రావు, భాష్యం ఆంజనేయులు, మక్కెన సాగర్, నెల్లూరి మల్లికార్జునరావు,సీనియర్ నేత పెనుముచ్చు రమేష్, షేక్ ముంతాజ్,అజ్ ముల్లా, మద్దినేని సత్యం, పొదిలి కోటేశ్వరరావు,వైస్ సర్పంచి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పీ4 తో పేదరికం నిర్మూలిద్దాం




▸ జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్ షిప్) కార్యక్రమం ద్వారా జిల్లాలో పేదరికం నిర్మూలనలో భాగమవుదామని జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పరిశ్రామికవేత్తలు పీ4 కార్యక్రమంలో మార్గదర్శకులుగా నమోదు చేసుకుని ఆర్థికంగా వెనకబడిన వారిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహాయ సహకారంఅందించాలన్నారు. నియోజకవర్గాల స్థాయిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక పూర్తి చేయడంలో ఎంపీ, ఎమ్మెల్యేలు కీలక భాగస్వామ్యం తీసుకుంటారన్నారు. 3మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ ఎస్సార్ శంకరన్ కాన్ఫరెన్స్ హాలులో స్వర్ణ ఆంధ్ర జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ & స్మార్ట్ ఆంధ్ర ప్రదేశ్ ఫౌండేషన్ జిల్లా చాప్టర్ పై జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చేయడం కీలకమన్నారు. అన్ని అర్హతలున్నా ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత గ్యాస్ సబ్సిడీ, తల్లికి వందనం వంటి పథకాలు పొందని కుటుంబాలను గుర్తించి వారికీ పథకాలు అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతుల ఆదాయం పెంచే ప్రత్యామ్నాయ పంటల గురించి అవగాహన కల్పించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను అరికట్టేందుకు ప్లాస్టిక్ ఉత్పత్తిదారులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాళ్ల యాజమాన్యాల సహకారం తీసుకోవాలన్నారు. నరసరావు పేట, సత్తెనపల్లి డంపింగ్ యార్డులోని చెత్తను పూర్తిగా తొలగించాలన్నారు. జిల్లాలో నియోజకవర్గానికి 10,000 కుటుంబాలకు సూర్యఘర్ ద్వారా సోలార్ విద్యుత్ అమర్చాలన్నారు. ఎమ్మెల్యేలు నియోజక వర్గ స్థాయిలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు కోరారు. పీ4 లక్ష్యాల సాధనలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల పాత్రను ప్రజా ప్రతినిధులకు వివరించారు. ప్రభుత్వ పథకాలు ఒక నిర్దేశిత సమస్యకు పరిష్కారం చూపడమో, ఆర్థిక సహాయం చేయడానికి పరిమితమవుతాయని.. అందుకు భిన్నంగా ఆర్థికంగా వెనకబడిన కుటుంబాల సమగ్ర అభివృద్ధి పీ4 కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీ నారాయణ, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, భాష్యం ప్రవీణ్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో మురళి, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేటి దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి : మేకపోతుల శ్రీనివాసరెడ్డి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** అనేక కార్మిక సంఘాల ఐక్యతతో ఈనెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కార్మికులకు సంక్షేమం కరువైందన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మికుల హక్కులను నేటి ప్రభుత్వాలు కాల రాస్తున్నాయన్నారు. కార్పొరేట్లకు దోచి పెట్టడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం సాగుతుందన్నారు. పెంచిన పని పనిగంటలను తగ్గించి పాత పద్ధతిన 8 గంటలకే పరిమితం చేయాలన్నారు. కనీస వేతనంగా రూ. 26వేలు ఇవ్వాలని, అవుట్సోర్సింగ్, కాంట్రాక్టీకరణ నిలిపివేయాలని, ముఠా, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులకు కనువిప్పు కలిగేలా కార్మికులు ప్రజా సంఘాలు ప్రజలు భారీగా పాల్గొని దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టౌన్ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక లింగంగుంట్ల లోని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వందలాదిమంది కార్యకర్తల నడుమ జోహార్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నినాదాలు మధ్య వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ,కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలువురు ఈ రక్తదానం శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. అనంతరం పట్టణంలోని రామిరెడ్డిపేట పాత సమితి ఆఫీసు, కేర్ పబ్లిక్ స్కూల్, మిట్ట బజార్, బీసీ కాలనీ, సిబిఎన్ కాలనీ, క్రిస్టియన్ పాలెం, 60 అడుగుల రోడ్డు, షాలెం నగర్, ప్రకాష్ నగర్ రిక్షా సెంటర్ లలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు వందలాదిమంది కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం లేని మహారాజని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తప్ప ఇంకెవరు అమలు చేయలేరని, పేద వర్గాల కోసం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, 4% మైనారిటీ రిజర్వేషన్ పథకాలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలబడిపోతాయని, పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు అనేక పథకాలు వాగ్దానం చేశారని కానీ వేటిని అమలు చేయలేకపోయారని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ప్రజలు ఈ కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తిరిగి గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ,రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా కచ్చితంగా ఎగుర వేస్తామని ,వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు ,పట్టణ మరియు మండలాల అధ్యక్షులు, జడ్పిటిసిలు ఎంపీపీ లు ,ఎంపీటీసీలు సర్పంచులు ,మాజీ కౌన్సిలర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జిలు,మహిళా నాయకులు మరియు కార్యకర్తలు వందలాదిగా పాల్గొని జోహార్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నినాదాలతో హోరెత్తిస్తూ పట్టణంలోని దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు.

# నగరంలో దశలవారీగా పెండింగ్ జోన్లు ఏర్పాటు

- మేయర్ కోవెలమూడి రవీంద్ర వెల్లడి

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో దశలవారీగా వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, నగర ప్రజలు, వీధి వ్యాపారులు సహకరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కోరారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల శాసన సభ్యులు మహ్మద్ నసీర్, గల్లా మాధవి, డిప్యూటీ మేయర్ షేక్ సజిలాలతో కలిసి మిషన్ గ్రీన్, వెండింగ్ జోన్ల ఏర్పాటుపై కార్పోరేటర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో తొలుత మోడల్ గా నగరపాలక సంస్థ కార్యాలయం పరిసరాల్లో ఉండే వీధి వ్యాపారులకు నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తూ వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నగరపాలక సంస్థ స్థలాల్లో జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఈ నెల 10న విద్యా సంస్థల్లో జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ప్రతి విద్యార్ధికి ఒక మొక్కను అందించాలన్నారు. వెండింగ్ జోన్ల ఏర్పాటు, నగరంలో పచ్చదనం పెంపుకు మొక్కలు నాటడంపై ప్రతి అధికారి, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు అయితే నగరం సుందర, పర్యావరణహిత నగరంగా మారుతుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న వీధి వ్యాపారులను వారి హక్కులకు భంగం కల్గకుండా, చట్ట ప్రకారం జోన్ల ఏర్పాటు ద్వారా క్రమబద్ధీకరించనున్నామన్నారు. అవసరమైతే ప్రైవేట్ స్థలాలు లీజ్ కి తీసుకొని నగరంలో వార్డ్ ల వారీగా అవసరమైన ప్రాంతాల్లో జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ఇప్పటికె నగర వెండింగ్ కమిటి పలు ప్రాంతాలను గుర్తించిందని తెలిపారు. అలాగే నగరంలో ఈ సీజన్ లో 5 లక్షల మొక్కలను దశల వారీగా నాటడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం



చేశామని, అందులో ఇప్పటికే షుమారు 33 వేల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. సిఎస్ఆర్ నిధులు, సోషల్ ఫారెస్ట్ శాఖ నుండి, జిఎంసి నిధుల నుండి మొక్కలను తీసుకుంటామని, మొక్కల సంరక్షణకు జిఎంసి స్థాయిలో, వార్డ్ స్థాయిలో కమిటిలు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శాసన సభ్యులు నసీర్ మాట్లాడుతూ నగరంలో తొలుత వీధి వ్యాపారుల వలన ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతున్న ప్రాంతాల్లో వారికి జోన్ల ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఒక్కో వార్డ్ లో నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేకంగా సిబ్బందికి భాధ్యతలు కేటాయిస్తే మొక్కల రక్షణ జరుగుతుందన్నారు. శాసన సభ్యులు మాధవి మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ప్రస్తుతం వారు వ్యాపారాలు చేసుకుంటున్న ప్రాంతాల్లో జోన్ల ఏర్పాటు చేస్తే ఎక్కువ మంది అభ్యంతరాలు లేకుండా ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. నగరంలో ప్రధాన రోడ్ల వెంబడి మొక్కలు నాటడం, సంరక్షించడం జిఎంసి తీసుకోవాలని, అంతర్గత రోడ్లు, పార్క్ లలో స్థానికంగా మొక్కల పెంపకంపై ఆసక్తి ఉన్న వారు ఉంటే వారికి అప్పగిస్తే బాగుంటుందన్నారు. అనంతరం మిషన్ గ్రీన్, వెండింగ్ జోన్ల ఏర్పాటుపై కార్పొరేటర్లు పలు సూచనలు, సలహాలు అందించారు. సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, ఏడిహెచ్ జె. శాంతి, ఎంహెచ్ఓ (ఇంచార్జి) రామారావు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## నల్లపాడు పోలీసు స్టేషన్ పరిధిలో హత్య

**గుంటూరు జిల్లా క్రైం, మేజర్ న్యూస్:** నల్లపాడు స్టేషన్ పరిధి తురక పాలెం రోడ్డులోని జనచైతన్య ఫ్లాట్స్ వద్ద గుంటూరు స్తంభాలగరువు ప్రాంతానికి చెందిన షేక్ కరీముల్లా అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడు కనపడుటలేదని కుటుంబ సభ్యులు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినారు. మంగళవారం గొర్రెలు కాచుకునే వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు నల్లపాడు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లారు. మృతుడు ఒంటిపై కత్తిపోట్లు ఉన్నట్లు గుర్తించారు. స్తంభాలగరువు ప్రాంతానికి చెందిన మధు రెడ్డి అనే వ్యక్తిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నట్లు తెలిసింది. సంఘటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య ఇద్దరు సంతానం ఉన్నారు.



## మేళ్ల వాగులో భర్త చేతిలో భార్య హతం

**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం మేళ్ళవాగులో భార్యను కడతేర్చిన భర్త. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం బొల్లాపల్లికి చెందిన గంగనబోయిన వెంకటేశ్వర్లుకు 20ఏళ్ల క్రితం మేళ్లవాగుకు చెందిన కృష్ణకుమారితో వివాహమైంది. కొద్ది రోజులకు దంపతుల మధ్య గొడవలు తలెత్తడంతో మేళ్లవాగులో అత్తింటి వద్దే కాపురం ఉంటున్నారు. వారికి ఇద్దరు పిల్లలున్నారు. సోమవారం పొలం వెళ్లిన భార్యాభర్తలు తిరిగి ఇంటికి రాలేదు. ఈ విషయం పిల్లలు స్థానికులకు తెలపగా కొందరు గ్రామ పెద్దలతో కలసి పొలం వెళ్లిచూడగా ఓ చెట్టు కింద ముఖంపై కత్తితో నరికిన గాయాలతో పట్ట కప్పి ఉన్న కృష్ణకుమారి మృతదేహం. చుట్టుపక్కల వెతికినా భర్త వెంకటేశ్వర్లు ఆచూకీ లేకపోవడంతో అతనే దారుణానికి ఒడిగట్టాడన్న అనుమానంతో బండ్లమోటు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సీఐ ప్రభాకర్ రావు, ఎస్సై బాలకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన తర్వాత నుంచి భర్త అజ్ఞాతములోకి వెళ్లిపోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# శాఖంబరి దేవిగా భక్తులకు దర్శనమివ్వనున్న అన్నపూర్ణాదేవి



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గోరంట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు పౌర్ణమి పురస్కరించుకొని గురువారం శ్రీ అన్నపూర్ణాదేవి భక్తులకు శాకాంబరీ దేవిగా దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు దాతలకు గోరంట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అన్నపూర్ణ దేవి అమ్మవారికి శాఖంబరి అమ్మవారి అవతారంలో భక్తులకు కనువిందు చేయనున్నారని తెలిపారు. ఉ. గం.6 లకు మొదటి హారతి ఇవ్వబడునని,బుధవారం సా. గం.9 లలోపు భక్తులు,దాతలు ఏ రకమైన కూరగాయలు, పళ్ళు అమ్మవారికి సమర్పించవచ్చునని, గురువారం పౌర్ణమి సందర్భంగా గం.10 లకు సుదర్శన మూర్తికి చక్రస్నానం గం. 11నుండి గం.12 వరకు సుదర్శన హోమం, గం.12 ల నుండి గం.12.30 నిమిషాలు వరకు వేద పండితులతో ఆశీర్వచనం జరుగునని తెలిపారు. గర్రె నాగరాజ కుమారి ఆధ్వర్యంలో దేవస్థానం 216 మంది ఆడపడుచులతో గం.6 నుండి గం.8 వరకు విష్ణు సహస్ర నామ పారాయణం, గం.8 లకు ఆవు పాలలో చంద్రుని చూచుట, గం.8. 30 లకు



వేద పండితులతో ఆశీర్వచనం,గం.9 లకు ప్రసాదాల వితరణ జరుగునని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. శుక్రవారం ఉదయం గం.9-30 నిమిషాలకు ఆషాడమాసం సందర్భంగా దేవాలయంలో ఉన్న అమ్మవార్లకు మాడెం ధనలక్ష్మి మక్కెన అరుణ , శేషం నాగలక్ష్మి, వడ్లమూడి రత్న, చెరుకూరి శాంతి,టీం ఆధ్వర్యంలో దేవస్థానం 300 మంది ఆడపడుచులతో 150 రకాలతో అమ్మవార్లకు సారే కార్యక్రమంనిర్వహించనున్నట్లు తెలిపారు. ఆడపడుచులు అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి దిగ్విజయం చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు తెలియజేసివున్నట్లు తెలిపారు.

# జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం కృషి

- జిల్లా ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు
- సి సి ఆర్ సి కార్డుదారులకు రుణాలు ఇవ్వండి
- సమావేశంలో నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యేలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లాను పేదరిక రహితంగా తీర్చిదిద్దటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా పేదరిక నిర్మూలన కోసం ప్రవేశపెట్టిన ప్రజలు, ప్రభుత్వం, దాతలు భాగస్వామ్యం (పీ4) కార్యక్రమాన్ని జిల్లాలో, నియోజకవర్గంలో సమర్ధవంతంగా అమలు జరిగేలా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర పర్యాటక, సంస్కృతి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన గుంటూరు జిల్లా సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పర్యాటక, సంస్కృతి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ,జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టీనా, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు గల్లా మాధవి, మహమ్మద్ నసీర్ అహ్మద్ , ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ , తెనాలి శ్రావణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లిఖార్జనరావు, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు తో కలసి పాల్గొన్నారు. సమావేశంలో ఏటీఆర్ పై, వ్యవసాయం, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఇరిగేషన్, సివిల్ సప్లయిస్ (రేషను కార్డులు), తల్లికి వందనం, స్వర్ణాంధ్రా 2047 తదితర అంజెండా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు పర్యాటక, సంస్కృతి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమం ద్వారా పేదరికం లేని సమాజాలు తీర్చిదిద్దటానికి సమాజ వనరులను వినియోగించుకొని అభివృద్ధి చెందిన మార్గదర్శులను, పేదరికంలోని బంగారు



కుటుంభాలను సమన్వయ పరిచేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీఆర్సీ కార్డుదారులకు రుణాలు మంజూరు అయ్యేలా రెవెన్యూ, వ్యవసాయశాఖ, బ్యాంకర్లు తో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నీటిపారుదల శాఖ ద్వారా కెనాల్స్ వద్ద జరుగుతున్న పనులను నీటి సంఘాలతో సమన్వయం చేసుకుంటూ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దేశించిన లక్ష్యం సాధించాలన్నారు. గత డీఆర్సీలో 12వేల మంది కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు ఇవ్వాలని,సంబంధిత రైతులు రుణం తీసుకోకుండా ఉన్నారని గుర్తించి వాళ్లకు రబీ సీజన్ లో రుణాలు ఇవ్వాలన్న ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో వ్యవసాయశాఖ, లీడ్ బ్యాంకుల ఆధ్వర్యంలో కౌలు రైతు సంఘం ప్రతినిధులను సమన్వయపరిచి దాదాపు 3 వేల మంది రైతులకు రూ. 14 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు

జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ కౌలు రైతులకు పంట రుణాలు మంజూరుకు రెవెన్యూ, వ్యవసాయశాఖ, బ్యాంకర్లుతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ మంగళగిరిలో పెరుగుతున్న జనభాకు అనుగుణంగా మంచినీటి సరఫరా చేయాలని, డ్రైయిన్లు నిర్మించాలన్నారు. శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలను పంపిణీ చేయాలన్నారు. కల్తీ విత్తనాలు, పురుగుమందులు విక్రయాలు జరకుండ చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత వాతవరణ పరిస్థితులకు అనుగుణంగా అత్యధిక దిగుబడి వచ్చే ప్రత్యమ్నాయ పంటలు సాగు చేసేలా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పంటలు సాగు



చేస్తున్న కౌలు రైతులందరికీ సీసీఆర్సీ కార్డులు అందించి బ్యాంకర్లు ద్వారా పంటరుణాలు మంజూరు చేసేలా రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. శాసనసభ్యులు దూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులు, అనర్హుల వివరాలు స్థానిక అధికారుల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు.

ఒంటరి మహిళా పెన్షన్లు నిబంధనలు సరళతరం చేయాలని, పెదకాకాని జాతీయ రహదారిపై ప్రమాదాలకు కారణం అవుతున్న భవనం తొలగింపుకు నష్ట పరిహారం సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు పర్యాటక, సంస్కృతి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ విలేకరులతో మాట్లాడారు. సంతృప్త స్థాయిలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. పథకాల అమలు జరగడం లేదని ఆరోపిస్తున్న వాళ్లు సూపర్ సిక్స్ పథకాలపై చర్చకు సిద్ధమా అన్నారు. దేశంలో ఎక్కడా అమల్లో లేని కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గుంటూరు జిల్లాలోని 7 నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులతో ఈ అంశంపై చర్చించామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ క్రింద రైతులకు రూ. 20, వేలు పెట్టుబడిసాయం అందిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.